క్లుప్తంగా

ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ



కోస్గి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలుపండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు భాను నాయక్, బాలేష్, నాయకులు నాగులపల్లి శ్రీనివాస్, మ్యాకల రాజేష్, మజ్జిగ శేఖర్, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



ధన్వాడ: రాబోయే వర్షకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా వస్తాయని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు కోరారు. మండల కేంద్రంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. వడదెబ్బతో కలిగే నష్టాలు, వర్షకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటపాటల ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు కిరణ్, రవిశంకర్, బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, సుగుణ, రాధా పాల్గొన్నారు.

విద్యార్థిని వేదశ్రీకి సన్మానం



అమరచింత: పట్టణానికి చెందిన వేదశ్రీ ఎంఎస్సీ అగ్రికల్చర్‌లో గోల్డ్ మెడల్ సాధించడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేష్‌రెడ్డి ఆదివారం విద్యార్థిని ఘనంగా సత్కరించారు. పట్టణానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు వైడూర్య, ఆదాం కుమార్తె వేదశ్రీ చెన్నైలోని కోయంబత్తూర్‌లో 2023–2024 విద్యా సంవత్సరానికి సంబంధించి అగ్రికల్చర్ విభాగంలో ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లో చదువులో ముందుకెళ్తూ పట్టణానికి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నాగభుషణంగౌడ్, శ్రీలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

మాగనూర్: మండలంలోని పలు నూతన గ్రామ పంచాయతీలకు చౌకధర డిస్ట్రిబ్యూషన్ షాప్స్ మంజూరు చేయడంతో మండల కాంగ్రెస్‌నాయకులతోపాటు ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ.. మండలంలోని నేరడగం దొడ్డి, బైరంపల్లి, అచ్చంపేట, పుంజనూర్, పర్మన్‌దొడ్డి గ్రామాల ప్రజలకు చౌకధర షాప్‌మంజూరు చేయడం సంతోషకరమని అన్నారు. వీటితోపాటు మండలంలో వెనుకబడిన మరిన్ని గ్రామాలకు కూడా మంచి పనులు చేసి అభివృద్ధి పర్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతతోనే ఆధ్మాత్మిక చింతన

కొత్తకోట రూరల్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ముమ్మళ్లపల్లిలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గొప్ప వ్యక్తని, ఆధ్యాత్మికంలో చక్రవర్తి అని భగవద్గీత గ్రంథాలను చదివిన వారు చెబుతారన్నారు. అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత అనే సిద్ధాంతాలు హిందూ మంతో ఉన్నాయని, వాటి యొక్క సంపూర్ణతను గురువు యోగీశ్వరులు ప్రతిపాదించారని తెలిపారు. భగవద్గతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యాయనం నందు 16వ శ్లోకంలో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి 17వ శ్లోకంలో పురుషోత్తముడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల విధానంలో వివరించడంతో చాలా గొప్పగా త్రైత సిద్ధాంత భగవద్గీతలో వివరంగా రాశారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, పురుషోత్తం, శేఖర్‌రెడ్డి, శివ, జహంగీర్, వేణు ఉన్నారు.



ఊట్కూర్‌లో..



ధన్వాడలో..



నారాయణపేటలో రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో..



కృష్ణాలో..

ఘనంగా ఆవిర్భావ వేడుకలు



మక్తల్‌లో తహసీల్దార్ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు



మాగనూర్‌లో..

నారాయణపేట రూరల్: తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పట్టణం, మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీ, ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగరవేశారు. మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ గందె అనసూయ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో రాణాప్రతాప్, ఎమ్మార్సీలో డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని, ఆర్టీసీ డిపోలో డీఎం లక్ష్మిసుధ, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నర్సింహారెడ్డి, సీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రంగారెడ్డి, బాలకేంద్రంలో సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ కార్యాలయాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు జాతీయజెండాను ఎగరవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు త్రివర్ణపతాకం ఆవిష్కరించారు.

కోస్గి: రాష్ట్ర ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పల్లెపల్లెన ఆవిర్భావ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో జెండావిష్కరణ వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ, పీఏసీఎస్‌లో చైర్మన్ భీంరెడ్డి జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్: రాష్ట్ర ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలో ఆవిర్భావ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జెండావిష్కరణ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలో రాష్ట్ర ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయంలో తహసీల్దార్ సునిత, ఎంపీపీ శ్రీకళ, ఎంఈఓ అంజిలిదేవి, ప్రత్యేక అధికారి నరేందర్, సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ మురళి, హెచ్‌ఎంలు దత్తాత్రి, లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అఖిలపక్షం సూర్యమోహన్, వీరన్న, రాజేష్, రాజవర్ధన్‌రెడ్డి, రవికిరణ్, హరీష్, అంజనేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: రాష్ట్ర ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్యామలమ్మ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణకోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, తహసీల్ధార్ సతీష్, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటయ్య, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఎంపీటీసీలు ఎల్లారెడ్డి, సుదర్శన్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆర్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీనివాస్, మండల పరిషత్ భవనంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మినారాయణరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మమత, గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీఓ ధనుంజయగౌడ్, వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతకాన్ని ఎగరవేశారు.

ధన్వాడ: మండలంలోని ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సింధూజ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయి ప్రకాష్, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ కీర్తి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ జాతీయ జెండాను జెండాను ఎగరవేశారు.

మక్తల్: పట్టణంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినాన్ని ఆదివారం ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేసి మిఠాయిలను పంచిపెట్టారు. పట్టంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయ పతకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆవిర్బవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికి శుభా కాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయ విలువలు, ఆధునికత మేళవించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నా రు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల, ఎంపీడీఓ గోవిందురావు, బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్‌కుమార్, కావలి శ్రీహరి, కావలి తాయప్ప, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంపీడీఓ, తహసీల్దార్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, ఎంపీపీ పూర్ణిమపాటేల్, జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మపాటేల్, తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

నర్వ: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు.. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లారెడ్డి, పీఏసీఎస్‌వద్ద చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కురుమయ్య, పీహెచ్‌సీ వద్ద వైద్యులు డా. వెంకటరమణ, విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద ఏఈ రాజేందర్‌గౌడ్, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.



కోస్గి మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణలో చైర్‌పర్సన్, తదితరులు



మద్దూర్‌లో..



పేటలో జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న విద్యార్థులు



మరికల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సునిత



నర్వలో జెండాను ఎగురవేస్తున్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

ఎమ్మెల్సీ గెలుపుపై సంబరాలు



నారాయణపేటలో సంబరాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



మరికల్‌లో..

నారాయణపేట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయసాగర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మైముద్ అన్సారి, గురు లింగప్ప, కన్నా జగదీష్, చెన్నారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, గట్టు రఘు, పూడూరు శ్రీనివాస్, ఫెరోజ్, ప్రకాష్, అనిల్ కుమార్, దేవరాజ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై మండల టీఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చిస్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబాష్, ఎంపీపీ నర్సప్ప, శ్రీనివాస్‌షెట్టి, హన్మంతు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మరికల్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో ఆదివారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సంబరాలను జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు తిరుపతయ్య, శేఖర్, బసంత్, రామస్వామి, కృష్ణయ్య, నారాయణ, జగదీశ్, రాజారెడ్డి, విష్ణుకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దూర్: మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలుపొందడంతో ఆదివారం మండల పార్టీ నాయకులు విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ: ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలుపొందడంతో ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సుదీర్‌కుమార్‌రావు, పార్టీ నాయకులు శివారెడ్డి, మల్లేష్‌గౌడ్, శాంతికుమార్, గోపాల్‌గౌడ్, రాములు, భరత్, ఇర్ఫాన్, దుర్గయ్య, బాలరాజ్, నర్సింహులు, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



మద్దూర్‌లో..



దామరగిద్దలో ..

ఐక్యపోరాటాలతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అమరచింత: బీడీ కార్మికుల వేతన పెంపు వ్యవహారంలో ఆయా బీడీ కార్మిక సంఘాలు ఐక్యంగా కలిసి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్లు సూర్యం, మహమూద్ అన్నారు. మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఆదివారం ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాలు జేఏసీగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. దేవదానం, వేణుగోపాల్, మోష, దాస్‌ను కన్వీనర్లుగా నియమించారు. కమిటీ సభ్యులుగా అరుణ్ కుమార్, సామేలు, రాజు, కొండన్న, వెంకటన్న, బుచ్చన్న, జానిస్టు, బాలరాజ్‌తో పాటు పలువురిని ఎన్నుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులపై చిన్న చూపు చూడటం తగదన్నారు. వెయ్యి బీడీల తయారీకి రూ.350 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలి రేట్ల పెంపు కోసం ఇకపై ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యూనిఫాం కుట్టు కేంద్రం పరిశీలన



ధన్వాడ: పాఠశాల విద్యార్థుల ఏకరూప యూని ఫాం కుట్టు కేంద్రాన్ని ఆదివారం నోడల్ అధికారి రమేష్‌శెట్టి పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా సైజులతో దుస్తులను కుట్టాలని ఎక్కడ కూడా సైజులో తేడా రాకుండా చూసుకోవాలని సూచించారు. ఇంకా ఎంత పెండింగ్‌లో ఉన్నాయని ఐకేపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మంచి మెజార్టీతో గెలుస్తాం



పాలమూరు: మహబూబ్‌నగర్ ఎంపీ సీటును మంచి మెజార్టీతో గెలుస్తున్నామని బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రం సమీపంలోని జాలీహిల్స్‌లో ఆదివారం పార్లమెంట్ కన్వీనర్ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీల వారీగా ఫలితాలపై అంచనాలు వేస్తూ చర్చించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి, ఫలితాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్‌తో గెలుపుపై మరింత విశ్వాసం పెరిగిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ 10 నుంచి 12 సీట్లు గెలవబోతుందని, మరోసారి మోదీ ప్రధాని కాబోతున్నారన్నారు. దేశంలో ఎటు పోయినా మోదీ గెలుపు మాటే వినిపిస్తోందన్నారు. ఫలితాల తర్వాత క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థాయిల్లో పోటీలో ఉండేలా చూడాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సైతం బీజేపీ సైన్యం తయారు చేసుకోవాలన్నారు. ఈసారి ఎన్నికల్లో చార్ సౌ పార్ అనే నినాదం గ్రౌండ్ లెవల్‌లోకి బలంగా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మోదీ, బీజేపీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



నర్వలో మాట్లాడుతున్న ఏఓ గణేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏఓ సుదర్శన్‌గౌడ్

నర్వ: నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ఏఓ గణేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జక్లేర్ రైతువేదికలో మండల క్రిమిసంహారక దుకాణ యజమానులతో వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ అధికారులు సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నకిలీ ఎరువులు, మందులు, విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించిన వారిపై కేసులు నమోదుచేస్తామని ఏఎస్ఐ రాజేష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లారెడ్డి, ఏఎస్ఐ రాజేష్, ఆయా గ్రామాల ప్రైవేట్ ఎరువులు, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

మాగనూర్: నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, పురుగుల మందులు అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఏఓ సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండల రెవెన్యూ, పోలీసు, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో రైతులకు, విత్తనాల డీలర్‌షాపుల యాజమానులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాపుల లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్‌లు కలిగి ఉండాలని తెలిపారు. షాపు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఓ సుదర్శన్‌గౌడ్, తహసీల్దార్‌లు సతీష్, దయాకర్‌రెడ్డి, కృష్ణ ఎస్ఐ నవీద్, మాగనూర్ ఏఎస్ మన్నన్, ఆర్ఐ శ్రీశైలం, ఆయా గ్రామాల రైతులు, ఏఈఓలు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా దశాబ్ది ఉత్సవాలు

నారాయణపేట రూరల్ : ఎందరో ప్రాణత్యాగంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా నిర్వహించడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ, కే.రతంగపాండురెడ్డి విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయజెండావిష్కరణ తర్వాత ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ ఎంపీ సుష్మస్వరాజ్ పాత్ర ఎంతో కీలకమైందని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని రేవంత్‌రెడ్డికి ప్రాణత్యాగాల విలువ ఎలా తెలుస్తుందని విమర్శించారు. సీఎం సొంత జిల్లాలోనే సంబరాలు నామమాత్రంగా జరిగితే ఇతర జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పీ.శ్రీనివాసులు, సెక్రటరీ రఘురామయ్యగౌడ్, నందునామాజీ, వెంకట్రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాఠశాలలో ప్రార్థన చేస్తున్న పూర్వ విద్యార్థులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో 2004–05విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. వారు చదువుకున్న పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులను ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, వారి జీవిత విషయాలను చర్చించుకున్నారు. తాము చేస్తున్న ఉద్యోగ, వ్యాపార, రాజకీయ అనుభవాలు, పిల్లల చదువులు, చిన్ననాటి తరగతి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అంతకుముందు ప్రార్థనచేసి ఉపన్యాసం ఇచ్చారు.

మరికల్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1988–89 సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ మేరకు తమకు చదువులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు తమ పాతజ్ఞాపకాలను స్మరించుకున్నారు.